# ఓం శ్రీ సాయిరామ్

# ప్రశాంతి సందేశ్ కి స్వాగతం.

# పోడ్కాస్ట్ 244 దివ్య గురువుగా ఆత్మ

***ఈ విషయం మీద సారాంశమును Prof.Anil Kumar గారు రచించిన "Sai Chology" అనే పుస్తకము నుండి పేజీలు 312 నుండి 317 వరకు గ్రహించబడినది.)***

*********

మానవులందరి శరీరాల్లో మనస్సు నియంత్రణలో ఉన్న ఇంద్రియాలు నివసిస్తాయి. తెలివి మనస్సును పరిపాలిస్తుంది. మరియు మనం చైతన్యం లేదా ఆత్మ అని పిలిచేది మేధస్సు యొక్క యజమాని. మరో మాటలో చెప్పాలంటే, మనస్సు ఒక స్థాయిలో యజమాని, తెలివి మరొక స్థాయిలో నియంత్రిస్తుంది. ఆత్మ ఇంకా వేరే స్థాయిలో భగవంతుడు.

మనస్సు గురువుగా భావించి వెళ్ళే వారు వారి స్వభావంలో జంతువు లేదా మృగం. తెలివిని యజమానిగా భావించేవారు వారి స్వభావం లేదా ఉనికిలో మానవులే. ఆత్మను గురువుగా భావించేవారు నిజంగా దివ్యులు.

కాబట్టి మూడు లక్షణాలు ఉన్నాయి. జంతువు అంటే తామసికం మానవుడు అంటే రాజసికం. మరియు దైవం అంటే సాత్వికం. మనలో ప్రతి ఒక్కరికి వివిధ స్థాయిల అవగాహన,వివిధ స్థాయిల గ్రహణ శక్తి, వివిధ స్థాయిల అనుభవం మరియు వివిధ స్థాయిల అవగాహన ఉన్నాయి.

మనస్సు ద్వందత్వానికి కారణం. మనస్సు ఇంద్రియాల వెంట నడుస్తుంది. మనస్సు ఇంద్రియాలను సంతృప్తి పరచాలని కోరుకుంటుంది. మనస్సు శరీరం యొక్క ఆదేశాలను పాటించాలని కోరుకుంటుంది. ఇది ఒక జంతు లక్షణం. శరీరం యొక్క అవసరాలను తీర్చడానికి చేసే ప్రయత్నాలలో మనస్సు పూర్తిగా ప్రతిష్టాత్మకమైనది. మరియు ఉద్వేగ భరితమైనది. ఇది చాలా భావోద్వేద భరితమైనది. మనం రాజసిక నాణ్యత అని పిలిచే దానిని ప్రదర్శిస్తుంది.

మనం తెలివిని అనుసరించినప్పుడు, మనస్సు ఇకపై యజమాని కాదు. మనస్సు మనలనుక్రిందకి లాగుతుంది. కాని మన ప్రయాణం పైకి ఉండాలి. మనస్సు యజమాని అయినప్పుడు, అది ఎల్లప్పుడూ శరీరాన్ని సంతృప్తి పరచాలని కోరుకుంటుంది. మనస్సు కోరికలతో నిండి ఉంటుంది. ప్రతిష్టాత్మకమైనది, మరియు ఉద్వేగ భరితమైంది. ఇది సహజంగానే మనలను ద్వంద్వ అనుభవాలకు దారి తీస్తుంది.

ఏ ద్వంద్వ అనుభవం మనకు శాశ్వతమైన సుఖాన్ని లేదా ఆనందాన్ని ఇవ్వలేదు. ఎందుకంటే ద్వంద్వత్వం కేవలం తాత్కాలికం. ద్వంద్వత్వం కేవలం క్షణికమైనది. భగవాన్ చెప్పినట్లుగా కేవలం దాటిపోయే మేఘాలు. మంచి లేదా చెడు శాశ్వతంగా ఉండవు. ప్రస్తుతం మనకు ఉన్న ఆనందం అదృశ్యమై కష్టాలకు స్థానం ఇస్తుంది. మనం ఇప్పుడు కొనసాగిస్తున్న గౌరవం గడిచిపోతుంది. కానీ అది ఉనికిలో ఉన్నప్పుడూ మనకు అన్నీ ఆనందాలు మరియు సుఖాలు ఉన్నాయి.

మరో మాటలో చెప్పాలంటే, బాధ లేకా ఆనందం ఎక్కువ కాలం ఉండదు. అవి ఒక దాని తర్వాత ఒకటిగా వచ్చే చక్రీయ స్వభావం కలిగి ఉంటాయి. ఆధ్యాత్మికత యొక్క నిర్లిప్త వైఖరి అటువంటి ద్వంద్వ అనుభవాల పట్ల సరైన వైఖరి కావడానికి కారణం అదే. మనస్సు శరీరం సహజంగానే ప్రపంచం యొక్క ప్రభావాలకు, ప్రతి చర్యలకు లోనవుతాయి. ఆనంద సమయాల్లో, మనం సహజంగానే అహంభావంతో మరియు చాలా గర్వంగా ఉంటాము. అయితే వైఫల్య సమయాల్లో, మనం నిరాశకు గురి అవుతాము.

ప్రస్తుతం యజమానిగా ఉన్న ఈ మనస్సు ద్వంద్వ అనుభవాలకు కారణం. అందుకే రమణ మహర్షి మనస్సు యొక్క బంధాన్ని అధిగమించమని ప్రజలను ప్రోత్సాహించారు. కాబట్టి, మనస్సు యజమానిగా ఉన్నంత కాలం మనం బానిసలుగా ఉంటాము. మనం రోగులము అవుతాము. మనం ఖైదీలం. అందువల్ల మనం మనస్సుకు ఈ విధంగా చెప్పాలసిన అవసరం అవుతుంది. ఓ మనసా, చాలు చాలు ఇకపై యజమానిగా ఉండద్దు. మేధస్సు ను బాధ్యత వహించనివ్వు.

మేధస్సు మనస్సుకు యజమాని. ఇంద్రియాలు యొక్క మనస్సు, మేధస్సుకు సోపాన క్రమంలో, ఏది మంచిది, ఏది చెడు మరియు ఏది సరైనది. ఏది తప్పు మధ్య వివక్ష చూపమని చెప్పేది మేధస్సు. ఏ విధంగా ధర్మా మీటరు ఉష్ణోగ్రత చూపుతుందో, weighing machine బరువును చూపుతుందో, అదే విధంగా మేధస్సు వివక్ష చూపి నిర్ణయం తీసుకుంటుంది. అందువల్ల మనం మేధస్సును యజమానిగా అంగీకరించినప్పుడు, మానవ విలువలను బాహ్యంగా వ్యక్తీకరించే అవకాశం ఉంటుంది. మనస్సు అధిపత్యంలో ఉన్నప్పుడు జంతు లక్షణాలకు ఆధిపత్యం చెలాయించడానికి ప్రయత్నిస్తాయి. కానీ మేధస్సు పైకి వచ్చినప్పుడు, మానవ లక్షణాలు తెరపైకి వస్తాయి.

భగవాన్ దైవిక ఉపన్యాసాలతో మానవ లక్షణాలు స్పష్టంగా జీవిస్తాయి. ఆయన దైవిక సందేశాల సారాంశం. అయిదు ప్రాథమిక మానవ విలువలు – సత్యం, ధర్మం, శాంతి. ప్రేమ మరియు అహింస. ఈ అయిదు విలువల మేధస్సు స్వాధీనం చేసుకున్నప్పుడు వ్యక్తీకరణను పొందుతాము. అప్పటివరకు కాదు.

మనస్సు యజమానిగా ఉన్నంత కాలం, మనం ఏ ప్రమాణాల ద్వారా మానవులం కాము. జంతువులకు కూడ మనస్సులు ఉంటాయి. అందువల్ల మనస్సు మానవుడికి సూచన లేదా సంకేతం లక్షణం కాదు. మనం మనషులమని పిలువబడాలనుకుంటే, మన జీవితానికి మనస్సు కాకుండా, మేధస్సును యజమానిగా చేయాలి.

మనలో ఎవరూ దీనికి మినహాయింపు కాదు. జననం మరియు పునర్జన్మకు, బాధ మరియు ఆనందానికి కారణం మనస్సు. నిందా మరియు ప్రశంసలకు లేదా అది ఏమైనప్పటికీ మనస్సు ప్రతిస్పందిస్తుంది.

ఆత్మ శాశ్వతమైనది. మేధస్సులో మనం మానవ విలువల వ్యక్తీకరణను కనుగొంటాము. అయితే ఒక మూడవ మాస్టర్ ఉంది. ఇంద్రియాలకు అధిపతి మనస్సు. మనస్సుకు అధిపతి మేధస్సు. ఆత్మ మేధస్సును నియంత్రిస్తుంది. అదే అంతిమ గురువు. అత్యున్నత గురువు. చైతన్యం అని పిలువబడే ఆత్మ పైన ఏదీ లేదు. ఇది మానవ లేదా జంతు లక్షణాల నుండి స్వతంత్రంగా ఉంటుంది. ఏ శరీరానికి పరిమితం కానందున, అది శాశ్వతమైనది మరియు సర్వ వ్యాప్యమైనది. నాలో, నీలో ఉన్న ఆత్మ ఒక్కటే, ఆత్మ ఏక రీతిగా ఉంటుంది. తెలివి తేటలను మాత్రమే వ్యక్తికి , వ్యక్తికి భిన్నంగా ఉంటాయి. పొరపాట్లు ఉన్నప్పటికీ, ఒక వ్యక్తి యొక్క తెలివి తేటలు తన చర్యలను సమర్ధించుకొంటూనే ఉండవచ్చు.

ఎవరైనా పాఠశాలకు లేదా పనికి ఆలస్యంగా వెళ్ళి, వారి ఉన్నతాధికారులు ప్రశ్నిస్తే, వారి మేధస్సు విమర్శలను లేదా పొరపాటునూ అంగీకరించదు . తెలివి కలవాడు వివక్షను తన సొంత ప్రయోజనం కోసం ఉపయోగించుకుంటాడు. తన అహంభావాన్ని సమర్ధిస్తూనే ఉంటాడు. కాబట్టి మనం ఎప్పుడూ మేధస్సును మాత్రమే అనుసరించలేము. తెలివి తేటలు వ్యక్తికి వ్యక్తికి భిన్నంగా ఉంటాయి.

ప్రజల మనస్సుల కూడా చాలా భిన్నంగా ఉంటాయి. క్షణ క్షణానికి మారుతూ ఉంటాయి. మానవ మనస్సు స్థిరంగా ఉండదు. ఇది ఏక రీతిగా ఉండక ఊగిసలాడుతూ అస్థిరంగా ఉంటుంది. ప్రశాంతి నిలయం లోపల మనం చాలా ప్రేమగా ఉండవచ్చు. కానీ బయట మనం దీనికి విరుద్ధంగా ఉండవచ్చు. స్వామి ముందు మనం ప్రేమ మూర్తిగా, కరుణా మూర్తిగా, అధ్యాత్మిక మూర్తిగా కనిపించవచ్చు. దుకాణాలు లేదా, క్యాంటిన్ తెరిచిన క్షణం, మనం ఇతరుల గురించి గాని సేవ చేసే వ్యక్తుల గురించి గానీ పట్టించుకోము. మనం అధిక ప్రాధాన్యత పొందాలనుకుంటాము.

మానవ శరీరాలు ఎత్తు, రంగు మరియు బరువు పరంగా భిన్నంగా ఉంటాయి. కవలలు కూడ ఒకేలా ఉండరు. ప్రకృతిలో వైవిధ్యం, గందర గోళం మరియు బహుళత్వం ఉన్నాయి. శరీరాలు, మనస్సులు మరియు ప్రకృతిలోని వివిధ వస్తువుల వైవిధ్యం భగవంతుని సృష్టి యొక్క మొత్తం నాటకాన్ని అత్యంత ఆసక్తి కరంగా చేస్తాయి. శరీరాలు భిన్నంగా ఉన్నందున, మన ఆలోచనలు భిన్నంగా ఉంటాయి. అత్యల్ప స్థాయిలో మనస్సు యజమాని. తరువాత మేధస్సు వస్తుంది. మనస్సు మేధస్సు యొక్క ఆదేశాలను అనుసరించాలి, ఎంకంటే మేధస్సుయే అధిపతి.

మేధస్సు వేర్వేరు వ్యక్తులలో భిన్నంగా ఉన్నప్పటికీ, మేధస్సు యొక్క యజమాని. అంటే ఆత్మ మానవులలో, రాతిలో, జంతువులలో, మొక్కలో లేదా పురుగులో ఏక రీతిగా ఉంటుంది. వాస్తవానికి సూక్ష్మ విశ్వం నుండి స్థూల విశ్వం వరకు, తేడా రూపంలో ఉంది. కానీ ప్రాథమిక చైతన్యం ఒక్కటే. ప్రతీ స్థాయిలో ఒక గురువు ఉన్నాడు. కాని ఆత్మకు పైన గురువు లేడు . ఎందుకంటే ఆత్మ ఎప్పుడూ ఉండేది.

దేవునికి ఆరంభం లేదు. అంతమూ లేదు. ఇద్దరు ఉన్నప్పుడూ సంభాషణలు ఉండవచ్చు. స్నేహం, శత్రుత్వం ఉండవచ్చు. ఆత్మ ఒక్కటే మొత్తం విశ్వంలో వ్యాపించి ఉంది. ఇది వివిధ రూపాలను సంతరించుకుంది. ఆత్మకు పైన గురువు లేడు. వినాయక నే పదం ఈ ఆలోచన నుండి ఉదహరించింది. వినాయక అనే పదానికి ఆయనకు పైన గురువు లేడు అని అర్థం.

కాబట్టి వినాయక అనేది ఆలయంలో కనిపించే రూపం కాదు. ఇది కేవలం ఏనుగు తలతో, తొండంతో, ఆకర్షణీయమైన కడుపుతో మరియు చూడటానికి చాలా హాస్యంగా ఉంటుంది. వినాయక అంటే మనం చూసే రూపం మాత్రమే కాదు. విగ్రహం నుండి అది సూచించే ఆదర్శానికి ప్రయాణించడం మనం నేర్చుకోవాలి. వినాయక విగ్రహ స్వతంత్రమైన ఆత్మ యొక్క ఆదర్శాన్ని సూచిస్తుంది. విశ్వాత్మకమైన ఆత్మ, విశ్వ వ్యాప్తమైన ఆత్మ. శాశ్వతమైన అమరమైన మరియు కళంకం లేని ఆత్మ. ప్రారంభం లేదా ముగింపు లేని ఆత్మ.

భగవాన్ చెప్పేది అదే . వినాయకుడు ఎన్నడూ జన్మించలేదు. అయినప్పటికీ ఆయన పుట్టిన రోజును జరుపుకుం టాము. ఆయన ఎన్నడూ జన్మించలేదు. ఎప్పుడూ జన్మించని వాడు, ఎప్పటికీ చనిపోడు. దేవునికి ఆరంభం లేదు. అంతం లేదు. ఈ భగవంతుడు ఆత్మ లేదా చైతన్యం. కాబట్టి ఆయన ఎన్నడూ జన్మించలేదు అని అన్నారు. తన కంటే ఎక్కువ అధికారం లేనివాడే వినాయకుడు. అతనికి ఆరంభం లేదు. అంతం లేదు. ఇది విశ్వరూపం దాల్చింది. ఇది సార్వత్రికము.

Prof. Anil kumar గారు తదుపరి సెషన్లో మరింత జ్ఞానాన్ని మనతో పంచుకుంటారు.

OM JAI SRI SAI RAM .